క్లుప్తంగా

బీఎల్ఆర్ మాతృమూర్తికి నివాళి

మిర్యాలగూడ : కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి బత్తుల వెంకట్రావమ్మ(80) వృద్ధాప్యంతో ఆదివారం మృతిచెందారు. సోమవారం విషయం తెలుసుకున్న పలు పార్టీల నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, బీఎల్ఆర్ అభిమానులు ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అశ్రునయనాలతో వెంకట్రావమ్మకు కన్నీటి వీడ్కోలు పలికారు. నివాళులర్పించిన వారిలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ సీడీ రవికుమార్, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సైకిలాబ్ నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అమరేందర్‌రెడ్డి, డబ్బికార్ మల్లేష్, మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, వెంకటరమణచౌదరి, జ్యోతి ఆసుపత్రి డాక్టర్ ముప్పా రామారావు, డాక్టర్ జాడి రాజు తదితరులు ఉన్నారు.

దేవరకొండలో అభివృద్ధికి పట్టం కట్టాలి

దేవరకొండ : దేవరకొండలో అభివృద్ధికి పట్టం కట్టాలని ఓయూ జేఏసీ, టీఎస్ జేఏసీ అధ్యక్షుడు డాక్టర్ ప్రేమ్‌కుమార్ పిలుపునిచ్చారు.సోమవారం దేవరకొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ సిద్ధించాక విద్య, వైద్యం, ఉద్యోగం వంటి వాటికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దన్నారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా దేవరకొండ బీఆర్ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్‌ను గెలిపించాలని ఆయన కోరారు. సమావేశంలో ఓయూ విద్యార్థి నాయకులు అశోక్‌యాదవ్, డా.శ్రీనివాస్, అధికార ప్రతినిధి మేకల రవి, బీఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, హరిదాస్ పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

పెద్దవూర : ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ అజ్మీరా రమేష్ అన్నారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలు నీమానాయక్‌తండా, పాల్తీతండా, పులిచర్ల, పోతునూరు, ఊట్లపల్లి, ఊరబావితండా, గేమ్యానాయక్‌తండా గ్రామాల్లో సోమవారం పారామిలటరీ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే

- మాజీ మంత్రి జానారెడ్డి



పెద్దవూర : కుంకుడుచెట్టుతండాలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జానారెడ్డి



నాగార్జునసాగర్ : రోడ్ షోకు హాజరైన ప్రజలు

నాగార్జునసాగర్ : అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని మాజీ మంత్రి జానారెడ్డి అన్నారు. ఆదివారం నందికొండ మున్సిపాలిటీ కాలనీలో అభ్యర్థి జైవీర్‌రెడ్డితోకలిసి రోడ్‌షో నిర్వహించారు. నాగార్జునసాగర్‌లో బీసీగురుకుల విద్యాలయం, బుద్ధవనం, నాట్కోఫ్యాక్టరీ, ఏర్పాటుతో పాటు బీసీకాలనీ ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్‌రెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి జానారెడ్డి అన్నారు. తన కుమారుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి తరుపున ఆయన సోమవారం మండలంలోని యల్లాపురతండాలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీలను విస్మరించిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో గద్దె దించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ కృష్ణ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, నాయకులు బీమ్లా నాయక్, లాలునాయక్, ప్రవీణ్, విజయ్, సురేష్ తదితరులు ఉన్నారు.

నిడమనూరు: ఇందిరమ్మ పథకంలో పక్కా ఇళ్లు తీసుకున్న వారే కాంగ్రెస్ పార్టీ, జానారెడ్డి ఏం చేశాడు అంటూ యువతను రెచ్చగొడుతున్నారని మాజీ మంత్రి జానారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి తరపున ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గుంటిపల్లి, జంగాలగూడెంలో నిర్వహించారు. అలాగే బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన వారికి జానారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో అందరి అభిప్రాయం తీసుకున్నాకే జైవీర్‌రెడ్డి అభ్యర్థిగా నిలిపామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగశాయిరెడ్డి, కేశవ రెడ్డి, జెడ్పీటీసీ రామేశ్వరిమట్టారెడ్డి, సత్యం, పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏఎమ్మార్పీ డీ 8, 9 పునరుద్ధరణ

పెద్దవూర : కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏఎమ్మార్పీ డీ–8,9 కాలువను పునరుద్దరించి పెద్దవూర, తిరుమలగిరి మండలాల్లోని రైతులకు సుమారు 17వేల ఎకరాలకు సాగునీరు అందించే బాధ్యతను తీసుకుంటానని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కుంకుడుచెట్టుతండాలో కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

కొండమల్లేపల్లి : కాంగ్రెస్ పార్టీతో ప్రజాసంక్షేమం, అభివృద్ధి సాధ్యపడుతాయని కాంగ్రెస్ పార్టీ దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోనే దేవరకొండ అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు ఆచరణకు సాధ్యం కాని హామీలను ఇచ్చే బిఆర్ఎస్‌ను ప్రజలు ఓడించాలన్నారు. అంతకుముందు పాత ఊరులోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఏ.సిరాజ్‌ఖాన్, వేణుధర్‌రెడ్డి, ఎంపీపీ రేఖరెడ్డి, ఎంపీటీసీ లక్కిదాస్, నాయిని మాధవరెడ్డి, ఉట్కూరి వేమన్‌రెడ్డి, రంగారెడ్డి, గంధం సురేష్, బూడిద వెంకటేశ్‌యాదవ్, ఎంఏ.కైసర్‌ఖాన్, పెద్దిశెట్టి సుధాకర్, బక్కలయ్య, బూడిద మల్లేశ్‌యాదవ్, కోట్ల జగదీశ్, రమావత్‌రాజు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న బాలునాయక్

సతీమణి జ్యోతి ప్రచారం

దేవరకొండ కాంగ్రెస్ అభ్యర్థి బాలునాయక్ సతీమణి జ్యోతి సోమవారం కొండమల్లేపల్లి మండల ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలపై ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యేగా బాలునాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి



ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న లాలునాయక్

దేవరకొండ : పట్టణంలో మంగళవారం నిర్వహించనున్న బడుగు బలహీన వర్గాల ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని దేవరకొండ బీజేపీ అభ్యర్థి కేతావత్ లాలునాయక్ కోరారు. సోమవారం పట్టణంలో సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల సభకు మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. దేవరకొండ నియోజకవర్గ బీజేపీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు. లాలునాయక్ వెంట నాయకులు ఏటి.కృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఎమ్మార్పీఎస్ టీఎస్ మద్దతు

నిడమనూరు : బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌కు ఎమ్మార్పీఎస్ టీఎస్ మద్దతు ఇస్తున్నట్లు నాయకులు గన్నెపాక లక్ష్మణ్, బొజ్జ యేసు సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దర్శనం వెంకన్న, నాగిల్ల నర్సింహ్మా, జేరిపోతుల సురేష్, నరేష్, సతీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



'గిరిజనులు అత్యధికంగా ఉన్న దేవరకొండ నియోజకవర్గంలో ఈ సారి జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పక్కా. గత ప్రభుత్వాలు దేవరకొండ ప్రాంతం అభివృద్ధిలో వివక్ష చూపాయి. ఈ ప్రాంత ప్రజలు నన్ను ఎన్నికల్లో గెలిపించి చట్టసభకు పంపితే ఇక్కడి గిరిజన, బడుగు బలహీన వర్గాల వాణిని అసెంబ్లీలో వినిపిస్తా. దేవరకొండ జిల్లా కేంద్రంగా ఏర్పాటయ్యే వరకు పోరాడుతా'నని బీజేపీ దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థి కేతావత్ లాలునాయక్ 'సాక్షి'తో చెప్పారు.

- దేవరకొండ

బీజేపీ విజయం పక్కా..

నక్కలగండి ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయిస్తా

దేవరకొండ జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తా

బీజేపీ దేవరకొండ అభ్యర్థి లాలునాయక్

ఎల్ఐసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పని చేస్తున్న నేను.. ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతో 2014లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చాను. అప్పటి నుంచి స్థానికంగా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాను. కరోనా సమయంలో రెండువేల మందికి నిత్యావసర వస్తువులు అందించి వారికి బాసటగా నిలిచాను. ఇటీవల కేఎల్ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో రూ.5 భోజనాన్ని అందిస్తున్నాను. దేవరకొండను జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించాను.

ప్రజల నుంచి మద్దతు లభిస్తోంది

ఈ ఎన్నికల్లో నేను గెలిచిన తర్వాత ఇక్కడి నక్కలగండి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు అసెంబ్లీలో నా గొంతుకను వినిపిస్తా. జడ్చర్ల నుంచి మాచర్ల వయా దేవరకొండ మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు కోసం నావంతు కృషి చేస్తున్నా. ఈ విషయాన్ని ఇప్పటికే పలుమార్లు కేంద్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లా. ఇక్కడి యువత అత్యధికంగా ఉద్యోగ, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితి ఉంది. వలసలు నివారించేందుకు దేవరకొండలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తా. ప్రచారంలో ప్రజల నుంచి భారీ మద్దతు లభిస్తోంది.

రూ.200 కోట్లతో అభివృద్ధి చేశా.. ఆదరించండి

- సాగర్ బీఆర్ఎస్ అభ్యర్థి భగత్

త్రిపురారం : రెండున్నరేళ్ల తన పదవి కాలంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో రూ. 200కోట్ల ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టానని, ప్రజలు మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని నాగార్జునసాగర్ బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ అన్నారు. సోమవారం మండలంలోని సత్యనారాయణ పురం, నీలాయిగూడెం, అంజనపల్లి, పాల్తీ తండా, రాగడప, పలుగుతండా, లచ్యతండా, కాపువారిగూడెం, కుంకుడు చెట్టుతండా, మర్రిగూడెం, బాబెజ్జికల్ గ్రామాల్లో గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ట్రికార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలో నోముల భగత్ యాదవ్ మాట్లాడారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన నోముల భగత్‌కు గ్రామాల్లో మహిళలు పూలు చల్లుతూ మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు బహునూతుల నరేందర్, త్రిపురారం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జానయ్య, వెంకటాచారి, కృష్ణ పాల్గొన్నారు.



త్రిపురారం : సత్యనారాయణపురంలో భగత్‌ను గజమాలతో సత్కరిస్తున్న కార్యకర్తలు

బీఆర్ఎస్‌లో చేరిక

బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసే కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని సాగర్ బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ అన్నారు. సోమవారం మండలంలోని అంజనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 20 కుటుంబాల కార్యకర్తలు ఆ పార్టీలకు రాజీనామా చేసి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నోముల భగత్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.



నాగార్జునసాగర్ : ఇంటింటి ప్రచారం చేస్తున్న భగత్ సతీమణి భవాని

సతీమణి ప్రచారం

నాగార్జునసాగర్ : కారు గుర్తుకు ఓటేసి నోముల భగత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి భవాని నందికొండలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నందికొండలోని ప్రజలకు 35 ఏళ్లనాటి సొంతింటి కల నెరవేర్చింది కేసీఆర్ అన్నారు. ఆమె వెంట మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కర్ణఅనూషారెడ్డి, వైస్ చైర్మన్ బిన్ని, బ్రహ్మానందరెడ్డి, శరత్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.